క్లుప్తంగా

ఇనుప పనిముట్ల తయారీలో మధ్యప్రదేశ్ వాసులు



ఇనుముతో కత్తులు తయారు చేస్తున్న మధ్యప్రదేశ్ యువకులు

డుంబ్రిగుడ: గత కొద్ది రోజులుగా మండలంలోని అరకు సంతబయలు గ్రామంలో ఇనుప పనిముట్లు తయారు చేసే మధ్యప్రదేశ్ వాసులకు చేతినిండా పని దొరుకుతోంది. ఏజెన్సీ వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో వీరు గత కొద్ది రోజులుగా కుటుంబాలతో వచ్చి డుంబ్రిగుడ బస్టాండ్‌లోని అరకు–పాడేరు రోడ్డు పక్కన ఇనుప సామగ్రి తయారీ పనులతో జీవనం సాగిస్తున్నారు. గిరిజనులకు బాగా ఉపయోగపడే గునపాలు, గొడ్డళ్లు, కత్తులు, నాగలి పన్ను తదితర పనిముట్లు తయారు చేసి వారపు సంతల్లో విక్రయిస్తున్నారు. మార్కెట్ ధరల కంటే వీరు తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. ఎలాంటి కార్ఖానాలు లేకుండా రోడ్డుపక్కనే పనిముట్ల తయారీలో వీరి పనితనం చూసి, గిరిజనులు ఆశ్చర్యపోతున్నారు.

'మన్యసీమను ధ్యానసీమగా మారుద్దాం'



మహాధ్యాన చక్రం ప్రారంభోత్సవంలో నిర్వహకులు, ధ్యాన గురువులు

అనంతగిరి : మండలంలోని గుమ్మకోట పంచాయతీ పూతికవలస ప్రకృతి వ్యాలీలో జగపతిరాజు ఆధ్వర్యంలో మహాధ్యాన చక్రం-5 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మన్యసీమను ధ్యానసీమగా మార్చాలన్నదే బ్రహ్మర్షి పత్రీజీ నినాదమని, ప్రతి ఒక్కరు ఆ దిశగా కృషి చేయాలని కోరారు. ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ధ్యానం విశిష్టతపై గిరి గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆత్మజ్ఞానం, ధ్యానం, నృత్యం, సంగీతం, పిరమిడ్ శక్తి, పచ్చదనం, పరిశుభ్రత అనే ఏడు అంశాలపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరన్నారు. కార్యక్రమంలో మూడు జిల్లాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

బోడేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న విశ్వేశ్వరరాజు

గూడెంకొత్తవీధి: మండలంలోని పెదవలస బోడేశ్వర స్వామి ఆలయంలో ఎస్టీ కమిషన్ సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత రెండు రోజులుగా ఆలయంలో జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పూజలు నిర్వహించి, గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు శరభన్న పడాల్, నరేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

మన్యంలో రెడ్ క్యాబేజీ



డుంబ్రిగుడలో దర్శనమిచ్చిన రెడ్ క్యాబేజీ

డుంబ్రిగుడ: ఒడిశా రాష్ట్రానికి చెందిన పాడువ గ్రామంలో రాజు పాంగి అనే గిరిజనుడి పెరట్లో రెడ్ క్యాబేజీ దర్శనమిచ్చింది. సాధారణంగా గిరిజనులు పండించే క్యాబేజీ తెలుపు రంగులో ఉంటుంది. రాజు పెరట్లో మాత్రం ఎరుపు రంగు క్యాబేజీ పండింది. అరకు వారపు సంతకు తరలిస్తుండగా శుక్రవారం సాక్షి కెమెరాకు చిక్కింది.

బడ్జెట్‌పై సీపీఎం నిరసన

ఎటపాక: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై గుండాల కాలనీలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఎం శుక్రవారం నిరసన తెలిపింది. బడ్జెట్ ప్రజావ్యతిరేకంగా ఉందని నినాదాలు చేశారు. బడ్జెట్‌లో పోలవరం నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగిందని పార్టీ మండల కార్యదర్శి ఐవీ విమర్శించారు. కార్యక్రమంలో డి.మాధవరావు, వద్దు, శ్రీను, సుధాకర్, ప్రవీణ్, వెంకట్ పాల్గొన్నారు.

ప్రజల్లోకి మరింతగా సంక్షేమ ఫలాలు

- పెదబయలులో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం
- అరకు పరిశీలకుడు కొండపల్లి కొండలరావు

పెదబయలు : రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ప్రతీ గడపకు వెళ్లి, ప్రజలకు మరింత అవగాహన కల్పించి, 2024 ఎన్నికల్లో భారీ మేజారిటీయే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని అరకు నియోజకవర్గ పరిశీలకులు కొండపల్లి కొండలరావు అన్నారు. శుక్రవారం పెదబయలు మండల కేంద్రంలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు, గృహ సారథులు, మండల కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైఎస్సార్ సీపీలో కష్టపడి పని చేసిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. పార్టీకి విధేయులుగా పనిచేయడమే మనందరి కర్తవ్యం కావాలన్నారు. రాష్ట్రంలో 175 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు.



కన్వీనర్లకు కిట్లను అందిస్తున్న పరిశీలకులు కొండలరావు, ఎమ్మెల్యే పాల్గుణ

ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ అరకు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని కేవలం మూడున్నరేళ్లలోనే సాధించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కేంద్రానికి తారురోడ్ల నిర్మాణంతో పాటు, పంచాయతీకి అనుసంధానిస్తూ రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నవరత్నాల అమలు పక్కాగా జరుగుతోందన్నారు. జగనన్న సీఎం అయిన వెంటనే గిరిజన ప్రాంతాన్ని ఎప్పటి నుంచో వేధిస్తోన్న బాక్సైట్ జీవో, అనుబంధ జీవోలు రద్దు చేసిన ఘనత జగన్‌దేనని కొనియాడారు. గిరిజన ప్రాంతంలో లక్షల ఎకరాల్లో పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. అరకు పరిశీలకుడు కొండలరావును ఎమ్మెల్యే, మండల పార్టీ నాయకులు పులమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను సచివాలయ కన్వీనర్లకు అందించారు. కార్యక్రమానికి రాష్ట్ర వైఎస్సార్ సీపీ యువజన విభాగం కార్యదర్శి చెట్టి విజయ్, రాష్ట్ర స్వచ్ఛ భారత్ కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, జెడ్పీటీసీ బొంజుబాబు, ఎంపీపీ వరహాలమ్మ, అరకు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాతారి సురేష్‌కుమార్, మాజీ జెడ్పీటీసీలు జర్సింగి గంగాభవాని, కొంటా సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ రాజుబాబు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, వలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

గూడెంకొత్తవీధి : ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని దామనాపల్లి పంచాయతీ పరిధిలోని బొర్రమామిడి, దొడ్డికొండ, భీమవరం, దొడ్డికొండ-2, కట్టుపల్లి గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. 280 గడపల్లో గిరిజనులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో పేద ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని తెలిపారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ప్రభుత్వం జగన్‌దేనని కొనియాడారు. ప్రజలంతా మరోసారి జగన్ పాలనను కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

చంద్రబాబు కుమారుడు నారా లోకేష్ పాదయాత్ర పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న చందంగా తయారైందని భాగ్యలక్ష్మి అన్నారు. పాదయాత్ర ప్రారంభం రోజునే తారకరత్న అస్వస్థతకు గురయ్యాడని, పట్టుమని పది రోజులు కూడా నడవకముందే నీరసించి పోయాడని ఎద్దేవా చేశారు. జనాదరణ లేని పాదయాత్రతో ఉపయోగం లేదని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పీటీసీ కిముడు శివారత్నం, వైస్ ఎంపీపీ ఆనంద్, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, దామనాపల్లి సర్పంచ్ కుందరి రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్‌పర్సన్ యిర్మియ, ఏఎంసీ డైరెక్టర్ త్రిమూర్తులు, పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ, ఎంపీటీసీలు భీమరాజు, నాగమణి, కృష్ణమూర్తి, పార్టీ నేతలు గిరిప్రసాద్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఏవో మధుసూదన్‌రావు, ఈవోపీఆర్డీ పాపారావు తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులకు సంక్షేమ పథకాల బ్రోచర్లను అందిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట

కూనవరం : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తూ, ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. చినార్కూర్ సచివాలయం పరిధిలో శ్రీరాంపురం, లక్ష్మీదేవిపేట, వెంకన్నగూడెం, గొర్రెవాళ్ల గుంపు, మధ్యగుంపు, పంద్రాజుపల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్ళి సంక్షేమ పథకాలు అమలు తీరును తెలుసుకున్నారు. గ్రామాల్లో సమస్యలపై ఆరాతీశారు. వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. విలీన మండలాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, విద్య, వైద్యంతో పాటు పశువైద్యం పట్ల ఎక్కువ శ్రద్ధ పెట్టిందన్నారు. అనంతరం ఎంపీపీ నిధులు రూ.7 లక్షలు, పంచాయతీ నిధులు రూ.4 లక్షలు కలిపి మొత్తం రూ.11 లక్షలతో శ్రీరాంపురంలో నిర్మించిన సీసీ రోడ్డును, వెంకన్న గూడెంలో రూ.1.20 లక్షలతో నిర్మించిన కల్వర్టును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, సర్పంచ్ సున్నం అభిరామ్, ట్రైబల్ వెల్ఫేర్ కమిషన్ రాష్ట్ర సభ్యులు చిచ్చడి మురళి, మేరుకులం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దీకొండ గంగాధర్, తహసీల్దార్ కె.అనసూయ, రైతు సలహా సంఘ చైర్మన్ ఇంటి పూర్ణానందం, సొసైటీ అధ్యక్షుడు నోముల కొండలరావు, పార్టీ మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, గుజ్జాబాబు, కొమ్మాని మోహన్‌రావు, కొమ్మాని సునీత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సంచార పశు వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ధనలక్ష్మి

సికిల్ సెల్ బాధితులకు ప్రభుత్వం అండ

ముంచంగిపుట్టు: సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్ అన్నారు. మండలంలోని దార్రెల పంచాయతీలో మోర్లబ్జి, మేచివుకుచింత గ్రామంలో భాగ్యలలితలు సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారు. ఈ నెల ప్రభుత్వం నుంచి రూ.10 వేలు నూతన పింఛన్ మంజూరవడంతో ఎంపీపీ సీతమ్మ, ఎంపీటీసీ సభ్యులు సుబ్బలక్ష్మితో కలిసి బాధితులకు శుక్రవారం పింఛన్ సొమ్ము అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసికంగా కుంగిపోతున్న బాధితులకు బతుకుపై భరోసానిచ్చిన ఘనత సీఎం జగన్‌దేనని కొనియాడారు. పింఛన్ తీసుకున్న బాధితులు ప్రభుత్వ సాయానికి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దారెల మాజీ సర్పంచ్ పెట్టయ్య, మండల నేతలు జయదేవ్, పులిరాజు, వలంటీర్ ప్రసాద్ పాల్గొన్నారు.



బాధితురాలికి పింఛన్ అందిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, ఎంపీపీ సీతమ్మ

అందరి సహకారంతోనే ప్లాస్టిక్ నిషేధం

అరకులోయ రూరల్: ప్లాస్టిక్ నిషేధానికి అందరూ సహకరించాలని వినియోగదారుల సంఘం జాతీయ కార్యదర్శి రఘునాథ్ కోరారు. మండల కేంద్రంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై అందరిలోనూ చైతన్యం రావాలన్నారు. పర్యాటక ప్రాంతాలు, కూడళ్లలో చెత్తను వేసేందుకు బిన్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వినియోగదారుల సంఘం చైర్మన్ మర్రి సత్యనారయణ, వైస్ ఎంపీపీ రామన్న, సంపత్‌కుమార్, హస్తినకుమార్, నర్సింగ్, ఆకాష్ పాల్గొన్నారు.

నాడు-నేడుతో విద్యారంగం అభివృద్ధి

ముంచంగిపుట్టు: నాడు-నేడుతో ముఖ్యమంత్రి జగనన్న విద్యా రంగానికి అధిక ప్రాధన్యత ఇస్తున్నారని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండలంలోని దార్రెల పంచాయతీ చివుకుచింత మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నాడు-నేడు పథకంలో భాగంగా రూ.36 లక్షలతో భవన నిర్మాణ, బోరు బావి పనులను శుక్రవారం ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ నాడు-నేడుతో కోట్లాది రూపాయలను ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి వెచ్చిస్తోందన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంత పాఠశాలలకు నాడు-నేడు పథకం ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, సుజనకోట ఎంపీటీసీ సభ్యురాలు మజ్జి సుబ్బలక్ష్మి, దారెల సచివాలయ కన్వీనర్ పి.పులిరాజు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గిరీష్, వెల్ఫేర్ అసిస్టెంట్ గణపతి తదితరులు పాల్గొన్నారు.



బోరుబావి పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ సీతమ్మ

సచివాలయాల్లో వంద శాతం పౌరసేవలు

అడ్డతీగల : గ్రామ సచివాలయాల్లో వందశాతం పౌరసేవలు అందాలని ఎంపీడీవో కె.బాపన్నదొర అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సిబ్బంది హాజరు, వేసవి యాక్షన్ ప్లాన్, వసతి గృహాల సందర్శన, పింఛన్ల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. నిబంధనల మేరకు ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వేసవిలో గ్రామాల్లో మంచి నీటి ఎద్దడి తలెత్తకుండా, రక్షిత మంచినీటి సరఫరాకు ఆటంకం కలగకుండా ముందుగానే నీటి సరఫరా మోటార్లు, పైప్‌లైన్లు మరమ్మతు చేయించాలన్నారు. అవసరమైన చోట ఉపాధిహామీ పనులు చేపట్టడానికి అనువుగా సమాచారం సిద్ధం చేయాలన్నారు. అంతకుముందు అడ్డతీగల ఎంపీడీవోగా కె.బాపన్నదొర బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన్ని సిబ్బంది శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, ఆహ్వానం పలికారు.



ఎంపీడీవో బాపన్నదొరని సత్కరిస్తున్న సిబ్బంది

సమన్వయంతోనే పార్టీ బలోపేతం

అరకులోయ రూరల్: అందరూ సమన్వయంతో పని చేస్తేనే పార్టీ బలోపేతం అవుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పట్టాసీ సంపత్‌కుమార్ అన్నారు. ప్రభుత్వం నూతనంగా ఎంపిక చేసిన గ్రామ గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు గ్రామల్లో విస్తృతంగా పర్యటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాసిన్, వైస్ ఎంపీపీ రామన్న, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్, మార్కెట్ కమిటి డైరెక్టర్ మజ్జి గురు, నాయకులు రఘునాథ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



మండల కన్వీనర్ పట్టాసీ సంపత్‌కుమార్‌తో కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు

మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభం

పాడేరు రూరల్ : క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు గ్రామల మధ్య స్నేహపూర్వక వాతవరణం నెలకొంటుందని డోకులూరు సర్పంచ్ కుర్రబోయిన సన్నిబాబు అన్నారు. డోకులూరు పంచాయతీ డేగల వీధి గ్రామంలో పంచపాండవుల జాతర ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న మండల స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, బాగా ఆడి క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.

బీమా పరిహారం అందజేత

జి.మాడుగుల: సొలభం రోడ్డులో గత నెల 24న జరిగిన ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన గడుతూరు పంచాయతీ పచ్చనాపల్లి గ్రామానికి చెందిన కూడా సన్యాసిరావు కుటుంబానికి శుక్రవారం వైఎస్సార్ భీమా ద్వారా రూ.10 వేలు నగదును వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కె.చంద్రపతి, వెల్ఫేర్ అసిస్టెంట్ కె.నీలకంఠం అందజేశారు. మిగతా సొమ్ము రూ.4.90 లక్షలను మృతుని భార్య నూకరత్నం(నామినీ) బ్యాంకు ఖాతాలో జమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మత్స్య కొండబాబు, ఉప సర్పంచ్ కె.చిన్నయ్య వలంటీర్లు ఎం.శాంతి, కె.సూర్య పాల్గొన్నారు.



వైఎస్సార్ బీమా నగదును అందిస్తున్న చంద్రపతి

బీఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం

కొయ్యూరు: బీఎస్ఎన్ఎల్ సేవలు శుక్రవారం సాయంత్రం నుంచి మరోసారి నిలిచిపోయాయి. సాంకేతిక సమస్యలతో తరచూ సేవలకు అంతరాయం కలుగుతోంది. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రోడ్లను తవ్వడంతో కేబుల్ కట్ అయి, సేవలకు అంతరాయం కలిగింది. దీంతో బ్యాంకు, తపాల సేవలకు అంతరాయం ఏర్పడింది. సంబంధిత శాఖాధికారులు తక్షణమే స్పందించి, వాటిని సరిచేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తికి గాయాలు

మారేడుమిల్లి : విద్యుత్ షాక్ తగలడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మారేడుమిల్లి మండలం పాములేరు పంచాయతీ పరిధి కుట్రవాడ గ్రామానికి చెందిన పల్లాల వెంకటరమణరెడ్డి అనే వ్యక్తి తన ఇంటికి కరెంట్ సప్లయి రాకపోవడంతో సరి చేద్దామని సమీపంలోని కరెంట్ స్తంభం ఎక్కాడు. దీంతో షాక్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. ప్రథమ చికిత్స కోసం బంధువులు అంబులెన్స్‌లో మారేడుమిల్లి పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అనంతరం రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కొయ్యూరు : మండలంలో ఖాళీగా ఉన్న మూడు వలంటీర్ పోస్టులకు ఈ నెల 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో మేరీరోజ్ శుక్రవారం తెలిపారు. మంప సచివాలయం పరిధిలో క్లస్టర్ 5, 14లోను, బకులూరులో క్లస్టర్ నెం.7లో ఒక్కోటి చొప్పున మూడు వలంటీర్ పోస్టుల ఖాళీలున్నాయన్నారు. 7న దరఖాస్తుల్ని పరిశీలించి, 8న ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్టు తెలిపారు. 9న ఎంపికైన వారి జాబితాను వెల్లడిస్తామన్నారు.

రెండో టీచర్‌ను కేటాయించాలి

ముంచంగిపుట్టు : మండలంలో గల వనుగుమ్మ జీయూపీ పాఠశాలలో అదనంగా ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని సీఐటీయూ మండల కార్యదర్శి కె.శంకర్‌రావు కోరారు. శుక్రవారం వనుగుమ్మ జీయూపీ స్కూల్‌ను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. 59 మంది విద్యార్థులకు ఒక టీచరే ఉన్నారని, తక్షణమే మరొక టీచర్‌ను నియమించాలని కోరారు. కార్యక్రమంలో వనుగుమ్మ గ్రామస్తులు విక్రమ్, శాంతన్న, సద్దునా, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల గ్రామసభ

రాజవొమ్మంగి : మండలంలోని లోతట్టు ప్రాంతం లోదొడ్డి గ్రామంలో శుక్రవారం జడ్డంగి ఎస్సై షరీఫ్ గ్రామసభ నిర్వహించారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా వుండాలని హితవు పలికారు. ఆన్‌లైన్ నకిలీ రుణ యాప్‌లకు మోస పోవద్దని సూచించారు. మహిళలపై అత్యాచా

సీఆర్‌టీల సమావేశం రేపు

వై.రామవరం : ఈ నెల 5వ తేదీ ఆదివారం రంపచోడవరం యూటీఎఫ్ భవనంలో జరిగే యూనియన్ సమావేశానికి గిరిజన సంక్షేమ, జీపీఎస్ పాఠశాలల్లో పనిచేసే సీఆర్‌టీలు హాజరుకావాలని సంఘ జిల్లా అధ్యక్షుడు సారపు కృష్ణమూర్తి, నాయకులు గేదెల చిన్నబ్బాయిలు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో జిల్లా కమిటీల ఎన్నికలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

కేబీ పాలెం గెడ్డపై బ్రిడ్జికి నిధులు

జి.మాడుగుల : మండలంలోని గడుతూరు పంచాయతీ కేబీ పాలెం గెడ్డపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం రూ.12 లక్షల నిధులు మంజూరు చేసినట్టు పంచాయతీ వైఎస్సార్‌సీపీ కన్వనర్ కె.చంద్రపతి, ఉప సర్పంచ్ కె.చిన్నయ్య తెలిపారు. కేబీ పాలెం రోడ్డు మార్గంలో వర్షాకాలంలో గెడ్డ పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయి గిరిజనులు ఏటా ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని గమనించిన ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేయడంతో గిరిజనుల ఇక్కట్లు తొలగనున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మానానికి నిధులు మంజూరు చేసిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ కె.రంజిత్ పాల్గొన్నారు.

నేడు గృహసారథులు, కన్వీనర్లతో ఎమ్మెల్యే సమావేశం

హుకుంపేట : మండల కేంద్రంలోని కేజీబీవీ ప్రాంగణంలో గ్రామ సారథులు, సచివాలయ కన్వీనర్లతో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, ఎంపీ కూడా రాజుబాబు తెలిపారు. శుక్రవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఉదయం 10 గంటలకు పాఠశాల ప్రాంగణంలో హాజరుకావాలని సూచించారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం



బాధిత కుటుంబానికి సాయం చేస్తున్న నాయకులు

వై.రామవరం : మండలంలోని కోకితగొంది గ్రామ వలంటీర్ అర్‌వీవీ సత్యన్నారాయణరెడ్డి కుటుంబానికి శుక్రవారం ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు నిత్యావసర వస్తువులు, దుస్తులు, నగదు అందించారు. గత బుధవారం కోకొతగొంది గ్రామంలో వలంటీర్ పూరిల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధమై, కట్టుబట్టలతో మిగిలిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ళ సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు పల్లాల బాలురెడ్డి, పల్లాల రాజేశ్వరి, పార్టీ నాయకులు గుడ్ల త్రిమూర్తులు, కె.కనకరాజు, ఎం.నారాయణరావు, కె.రమేష్, బి.నూకరాజు, కె.బాబూరావు, పి.తమ్మిరెడ్డి పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానం

అనంతగిరి : రక్తదానం ప్రాణదానంతో సమానమని, తహసీల్దార్ రాంబాయి అన్నారు. శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఐటీడీఏ పీవో ఆదేశాలు మేరకు.. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలోని రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాంబాయి మాట్లాడుతూ.. అత్యవసర సమయాల్లో రక్తం అందక అనేకమంది మృత్యువాతపడుతున్నారని, ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతి ఒక్కరు ఆరు నెలలకోసారి రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లత్సాపాత్రుడు, ఆర్ఐ నల్లన్న, ఈవోపీఆర్డీ మల్లేశ్వరరావు, కార్యదర్శి జోగారావు, వీఆర్ఏ లింగమూర్తి పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో ఏకలవ్య విద్యార్థుల ప్రతిభ

మారేడుమిల్లి : గత నెల 31న జరిగిన జాతీయ నెమలి దినోత్సవం సందర్భంగా స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో యానిమల్ రెస్క్యూ మిషన్ కార్యదర్శి ఆర్.గోపాల్ అధ్వర్యంలో నెమలి చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్సీ స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి జుర్రా యువ కిషోర్ సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి, 8వ తరగతి విద్యార్థిని మిర్తివాడ గిరిజాలత జూనియర్స్ విభాగంలో తృతీయ బహుమతి గెలుచుకున్నట్లు ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ జి.కిషోర్‌బాబు శుక్రవారం తెలిపారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అహ్మద్ అలీషా, యానిమల్ రెస్క్యూ మిషన్ సిబ్బంది బహుమతులు అందించినట్టు పేర్కొన్నారు.

పరిసరాల పరిశుభ్రత

మారేడుమిల్లి : గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది స్థానికులకు సూచించారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడేలో భాగంగా ఆశ, ఏఎన్ఎం, పీహెచ్‌సీ సిబ్బంది స్థానిక సంతమార్కెట్ వీధిలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. స్థానికులకు పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో డీఎస్ కుమారి, హెచ్‌వీ సీహెచ్ సత్యవతి, ఏఎన్ఎం ఎస్.రత్న కుమారి, ఆశ వర్కర్లు రాజేశ్వరి, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు

హుకుంపేట : ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మణాలు చేపడితే చర్యలు తప్పవని ఆర్ఐ రంగారావు, రెవిన్యూ అధికారులు హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలాల్లో శుక్రవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. గిరిజనేతరులు బినామీ పేర్లతో అక్రమ నిర్మణాలు చేపడుతున్నారని, అనుమతుల్లేని నిర్మణాలను కూల్చి వేస్తామని హెచ్చరించారు.

12న ఆయిల్ పామ్‌పై అవగాహన సదస్సు

రాజవొమ్మంగి : మండలంలోని అప్పలరాజుపేట కమ్యూనిటీ హాల్లో ఆయిల్ పామ్ సాగుపై ఈ నెల 12న(సోమవారం) రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు వీహెచ్‌ఏ(ఉద్యానవనం) రామరాజు తెలిపారు. ఈ ప్రాంతం ఆయిల్‌పామ్ సాగుకు అన్ని విధాలా అనుకూలంగా ఉందని అందుకే సాగు విస్తీర్ణం పెంచేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నట్టు కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ అన్నారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ మొక్క ధర రూ.193 ఉందని, మొదట రైతు చెల్లిస్తే, ప్రభుత్వం ఆ సొమ్మును తిరిగి రైతుకు జమచేస్తుందని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి వున్న రైతులు సమావేశానికి రావాలని కోరారు.

పశువుల ఆరోగ్యంపై అప్రమత్తం

జి.మాడుగుల : పశువుల్లో వచ్చే వ్యాధుల పట్ల యజమానులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి వ్యాధి లక్షణాలు కనిపించినా తక్షణమే పశువుల ఆస్పత్రిని సంప్రదించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ చరణ్ తెలిపారు. మండలంలోని బొయితిలి పంచాయతీ పులుసుమామిడిలో శుక్రవారం గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాధి నివారణ టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 28 వరకు పశు వైద్య శిబిరాలు నిర్వహించి పీపీఆర్ టీకాలు వేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యశాల వెటర్నరీ జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, ఓఎస్ మత్స్యలింగం, రాజు, ఏహెచ్ఏఎస్ ప్రశాంత్, వెంకట్ రఘునాథ్ పాల్గొన్నారు.